సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ, జూలై 16 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సాగర్ అన్నారు. మంగళవారం నవగాం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 56 మందిని పరీక్షించి చికిత్స అందజేశారు. సీజనల్ వ్యాధులు, రక్తపోటు, రక్త హీనత నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

బజార్‌హత్నూర్: పాక్స్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీ పుల్లయ్య

బజార్‌హత్నూర్, జూలై 16 : ఎరువులు, మందులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య ఫర్టిలైజర్ దుకాణాదారులకు సూచించారు. మంగళవారం మండలంలోని గిర్నూర్, బజార్‌హత్నూర్ గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతో పాటు ఫర్టిలైజర్ దుకాణాల్లోని రిజిస్టర్లు, స్టాక్ వివరాలు, ధరల పట్టికల బోర్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిషేధిత మందులు ఎవరైనా అమ్మితే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఏవో ప్రమోద్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, సీఈవో నారాయణగౌడ్ ఉన్నారు.

పదవికి మాత్రమే విరామం ప్రజా సేవకు కాదు

విధుల్లో మందును స్ప్రే చేస్తున్న మాజీ సర్పంచ్ మీనాక్షి

ఇచ్చోడ, జూలై 16 : పదవికి మాత్రమే విరామం ప్రజా సేవకు కాదని ముక్రా(కే) మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి నిరూపించారు. వర్షాకాలం నేపథ్యంలో ముక్రా(కే) గ్రామంలో మంగళవారం పారిశుధ్యం, పరిశుభ్రత ఉండాలని డోమలను పారదోలడానికి మాజీ సర్పంచ్ మీనాక్షి స్వయంగా గ్రామ విధుల్లో స్ప్రే చేశారు. ఇంటి పరిసరాల్లో, ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

బీఎస్ఎఫ్‌కు ఎంపికైన యువకుడికి సన్మానం

శివకుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

తలమడుగు, జూలై 16 : మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన నరుకుల పొచ్చన్న-సునీత దంపతుల కుమారుడు నరుకుల శివ కుమార్ బీఎస్ఎఫ్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మంగళవారం శివకుమార్‌ను గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కిరణ్, శానం శ్రీనివాస్, అడెపు శ్రీనివాస్, పూలవేణి గణేశ్, పోరండ్ల రాములు, పిట్ల శేఖర్, వినోద్, ఆశన్న, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

తాంసి, జూలై 16 : సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ తులసీరాం అన్నారు. మంగళవారం పొన్నారి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 100 మందికి పైగా చికిత్స చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

‘సంక్షేమం’ పైన కాంగ్రెస్ రాజకీయం

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- నేరడిగొండలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నేరడిగొండ, జూలై 16 : పేద ప్రజలకు దవాఖాన ఖర్చుల నిమిత్తం అందించే డబ్బులపై కూడ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తోందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విమర్శించారు. మంగళవారం నేరడిగొండలో వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల చెక్కులను నిలిపివేయడం సరికాదని పేర్కొన్నారు. పేద ప్రజల అవసరాలను పసిగట్టి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, మండల కన్వీనర్లు శివారెడ్డి, నారాయణరెడ్డి, రాజారాం, తోట వెంకటేశ్, నాగయ్య, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరడిగొండ: సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు: చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి, జూలై 16: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ- రఘు, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, భగవాన్లు, సురేశ్, లింగన్న పాల్గొన్నారు.

తలమడుగు, జూలై 16: ఝరి గ్రామానికి చెందిన దొంతుల మీనా ఇంటికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ కార్యకర్తలతో పంపించారు. ఇంటికి చెక్కు పంపించడంతో మీనా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ధన్‌రాజ్

నిర్మల్ చైన్‌గేట్, జూలై 16: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని నిర్మల్ డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ అన్నారు. నిర్మల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ రోగులకు సేవలందించిన వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది హెచ్ఐవీ బాధితులకు వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందవద్దన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలన్నారు. దవాఖానలో వైద్య సేవలందించిన వైద్యులను, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి రవీందర్‌రెడ్డి, ఆర్ఎంవో సమత, నర్సింగ్ సూపరింటెండెంట్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, వైద్యులు విన్ని, జమున, నళిని, హెడ్‌నర్సు జన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని ఈద్గాం, విద్యానగర్, పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. కాలనీలలో ఇండ్లలోని నీటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని పార బోయించారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఎస్‌యూవో వేణురావు, భోజారెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎత్తిపోతల కమిటీని రద్దు చేయండి

జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు పత్రం అందజేస్తున్న రైతులు

లోకేశ్వరం, జూలై 16 : ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టకున్నా చేసినట్లు తప్పుడు నివేదికలు తయారు చేసి రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులను దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎత్తిపోతల కమిటీని రద్దు చేయాలని మంగళవారం జిల్లా సహకార అధికారికి రైతులు ఫిర్యాదు చేశారు. లోకేశ్వరం మండలం గడ్చాంద సమీపంలో గల లక్ష్మీనర్సింహ ఎత్తిపోతల పథకం చైర్మన్, డైరెక్టర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తూ డబ్బులు దుర్వినియోగం చేస్తున్నారని, రైతులతో ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఎత్తిపోతల పథకం కమిటీ బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకుంటున్నారని పేర్కొన్నారు. వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులను మెకానిక్‌లుగా నియమించుకొని మోటార్లు బాగానే పని చేస్తున్నా వాటికి మరమ్మతులు చేసినట్లు తప్పుడు నివేదికలు తయారు చేస్తున్నారని తెలిపారు. ఇలాగైతే ఎత్తిపోతల నిర్వహణ భారంగా మారుతుందని, దీంతో మూతపడే అస్కారం ఉందని, వెంటనే ఆ కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఎదులాపురం, జూలై 16 : తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేశ్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కలిసిన వారిలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేశ్, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మావల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, నలిమెల నవీన్ రెడ్డి, సురేశ్, రంజిత్ రెడ్డి ఉన్నారు.

ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలి

బోథ్, జూలై 16 : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గడ్చాంద్ దినేశ్ అధికారులను కోరారు. పనులు పూర్తి చేసి రెండు నెలలు గడుస్తున్న కూలీ డబ్బులు రాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే కూలీ డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయండి

నిర్మల్ అర్బన్, జూలై 16 : నిర్మల్ జిల్లా క్రీడల యువజన శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను మంగళవారం కలెక్టరేట్ సముదాయంలోని క్రీడల శాఖ కార్యాలయంలో పలువురు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి శాలువాతో సన్మానించారు. నిర్మల్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్, జూలై 16: ఇటీవల తేనెటీగల దాడిలో గాయపడ్డ మున్సిపల్ కార్మికులు, బాధితులను మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మంగళవారం పరామర్శించారు. దాడికి గల కారణాలు, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిశోర్, కమిషనర్ మనోహర్, నాయకులు అమానుల్లాఖాన్, శంకర్, సంతోష్ ఉన్నారు.

జేఈఈలో మెరిసిన విద్యార్థి

విద్యార్థి, తల్లిదండ్రులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉట్నూర్ రూరల్, జూలై 16: జైతారామ్ తండా గ్రామానికి చెందిన చవాన్ జైపంత్‌రావ్ కుమార్తె చవాన్ మేఘన జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియాలో 68 ర్యాంకు సాధించి మొదటి దశలోనే ఐఐటీ మద్రాస్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సంపాదించింది. దీంతో గ్రామస్తులు మేఘన, తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

తలమడుగు, జూలై 16: మండలంలోని సాయిలింగి గ్రామంలో బుధవారం సవారీ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జాదవ్ అనిల్ రానున్నట్లు మండల కన్వీనర్ తోట వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఎయిర్స్ ఫోర్స్ ఉద్యోగాలపై అవగాహన

నిర్మల్ అర్బన్, జూలై 16 :ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎయిర్‌ఫోర్స్ అకాడమీ సర్జంట్లు అనిల్ గోస్వామి, జేడీ జాట్‌లు రెండో రోజు అవగాహన కల్పించారు. ఈ నెల 5 నుంచి 28వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అక్టోబర్ 18వ తేదీన రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. పదోతరగతి, ఇంటర్ అర్హత ఉండాలని రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఫిజికల్, మెడికల్ పరీక్షలు ఉంటాయన్నారు. ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు ఆనంద్, గంగాధర్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

ఆర్ఐకి వినతి పత్రం ఇస్తున్న రైతులు

తలమడుగు, జూలై 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మండల రైతులు మంగళవారం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ రోహిదాస్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలోని ఒకరికే రుణమాఫీ వర్తిస్తుందనే నిబంధన సరికాదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు పద్మాకర్, మల్లేశ్, భూమయ్య పాల్గొన్నారు.

పంటలకు ఎరువుల వాడకంపై అవగాహన

ఇంద్రవెల్లి, జూలై 16: వానకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు శ్రీదేవి, శ్రీనివాస్ పంటలకు ఎరువులు ఎంతమోతాదులో వాడలనేది వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఏవోలు గణేశ్, అరుణ, ఏఈవోలు మల్లేశ్, వీర, వివేక్, నవతేజ్, కరుణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్, జూలై 16: ఇటీవల తేనెటీగల దాడిలో గాయపడ్డ మున్సిపల్ కార్మికులు, బాధితులను మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మంగళవారం పరామర్శించారు. దాడికి గల కారణాలు, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిశోర్, కమిషనర్ మనోహర్, నాయకులు అమానుల్లాఖాన్, శంకర్, సంతోష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నిర్మల్ అర్బన్, జూలై 16 : బాధిత కుటుంబానికి అండగా ఉంటామని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ మున్సిపాల్టీలో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్న కుంటల పోశెట్టి మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చైర్మన్, కౌన్సిల్ సభ్యులు పోశెట్టి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

టీజీబీ మేనేజర్‌గా సుధీర్

కుంటాల, జూలై 16 : కుంటాల తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్‌గా పీ సుధీర్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కే సంతోష్ బదిలీపై పిప్రి బ్రాంచ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కొత్త మేనేజర్‌కు సిబ్బంది, ఖాతాదారులు స్వాగతం పలికారు.

రుణమాఫీ ప్రయోజనకరంగా సవరించాలి

ఎదులాపురం, జూలై 16 : రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 567 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలో గల అంశాలను ప్రయోజనకరంగా సవరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి కలిగేటట్లు సవరించాలని పేర్కొన్నారు. పాసు పుస్తకాల కోసం ధరణిలో 12లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తెలిసిందన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

సొంత భూమి ఉండి పంట పండించే ప్రతి రైతుకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ, రైతు భరోసా అందాలని మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే కోరారు. రేషన్ కార్డు ప్రతిపాదన కుటుంబాలను గుర్తించడం అనేది సరియైన పద్ధతి కాదన్నారు. బ్యాంకుల్లో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలు పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్

తలమడుగు, జూలై 16 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో పాల్గొన్నారు.

మట్టిమిద్దె ఇండ్లలో నివసించొద్దు



కరంజి(టీ)లో కూలిన ఇల్లు

తాంసి(భీంపూర్), జూలై 16 : మట్టి మిద్దె ఇండ్లలో నివసించొద్దని భీంపూర్ తహసీల్దార్ నారాయణరావ్ అన్నారు. మంగళవారం భీంపూర్ మండలంలో కురిసిన ముసురు వర్షానికి కరంజి(టీ) గ్రామంలో బొరే శాంతాబాయి ఇంటి గోడ కూలిందన్నారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. పాత మట్టి మిద్దె ఇండ్లలో నివసించొద్దని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. పెనుగంగ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ సైదారావ్

పెంబి, జూలై 16: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ సైదారావ్ అన్నారు. మంగళవారం మండలంలోని కోసగుట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని వివరించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకొని మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బీమా పరిహారం అందించాలి

కుభీర్, జూలై 16 : వ్యవసాయం చేసుకుంటూ వివిధ కారణాలతో మరణించిన రైతు కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బీమా పరిహారం రూ.5లక్షలు బాధిత కుటుంబాలకు అందించాలని కుభీర్ మాజీ సర్పంచ్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం కుభీర్‌లోని ఎస్సీ వాడలో గోరేకర్ లక్ష్మణ్ అనే రైతు ఇటీవల మృతి చెందాడు. రైతు బీమాకు సంబంధించిన వివిధ ధ్రువపత్రాలను ఏఈవో రమేశ్‌కు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఆయన అందజేశారు. ప్రభుత్వం రైతులపై వివక్ష చూపుతోందని రైతులను నిర్లక్ష్యం చేసే ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని పేర్కొన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శిక్ష తప్పదు

బజార్‌హత్నూర్, జూలై 16: చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శిక్ష తప్పదని ఎస్ఐ నరేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. బజార్‌హత్నూర్‌లోని సర్వే నంబర్ 137,138లో చాల కాలంగా రైతులు వ్యవసాయ పనుల కోసం దారి ఉందని అయితే ఇటీవల పట్టాదారులు అయిన కాండ్లీ గ్రామానికి చెందిన ఏరేకార్ సాయి, ఏరేకార్ నవీన్ దారిని ధ్వంసం చేయడంతో రైతులకు రాకపోకలకు ఆటంకం కలిగించారు. దీంతో రైతులు స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో పట్టాదారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసిన తీసుకోకపోవడంతో పాటు అక్కడ మళ్లీ రోడ్డు వేస్తే పురుగుల మందు తాగి చనిపోతామని బెదిరింపులకు పాల్పడినందుకు నూతన చట్ట ప్రకారం వారి ఇరువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్డు ధ్వంసం చేసినందుకు గతంలో కూడా వీరిపై క్రిమినల్ కేసు నమోదైందని తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలు చేస్తే, ప్రభుత్వ కార్యాలయాల్లో బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

జైనథ్, జూలై 16 : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం 27 అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు కుట్టు దుస్తులను ఐకేపీ ఏపీఎం ఎన్ భగవాండ్లు వీవోఏలకు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శృతి, ఆయా గ్రామాల వీవో అధ్యక్షులు, నిర్వాహకులు, సీసీలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ఖానాపూర్, జూలై 16: ఇంటి పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యమని ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ అన్నారు. మంగళవారం ఒకటో వార్డు గాంధీనగర్‌లో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. నివాస గృహాల్లో ఉన్న పూలతొట్టిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. ఆయన వెంట వైద్య, మెప్మా సిబ్బంది, నాయకులు, వార్డు అధికారులు ఉన్నారు.

దస్తురాబాద్, జూలై 16 : మన ఆరోగ్యం-మన చేతుల్లోనే ఉందని ఎంపీవో అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం కోసం ఏర్పాట్లు పరిశీలన

మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, జూలై 16 : ఈ నెల 18న ఆదిలాబాద్ బల్దియా వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో మంగళవారం ఆర్డీవో వినోద్‌కుమార్ మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ఖమార్ అహ్మద్‌కు సూచనలు చేశారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా భారీ బందోస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ జీవన్ రెడ్డికి సూచించారు. అనుమతి ఉన్న వారే మున్సిపల్ కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని ఆర్డీవో సూచించారు. అలాగే అవిశ్వాస తీర్మానమయ్యే వరకు ట్రాఫిక్ ఆంక్షాలు ఉంటాయని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్‌ను ఆదేశించారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, మున్సిపల్ ఆర్ఐ, సిబ్బంది ఉన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఆందోళన చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ఎదులాపురం, జూలై 16 : ముదిరాజ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలు